

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 10, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :21 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00




## హోర్ముజ్‌లోకి నో ఎంట్రీ.. వెనక్కు మళ్లుతున్న నౌకలు

ఇంటర్నెట్ డెస్క్:


అమెరికా, ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ కుదిరాక కూడా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తుండటంతో గల్ఫ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్ మళ్లీ హోర్ముజ్‌ను మూసివేసినట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సరకు రవాణా నౌకల రాకపోకలకు మళ్లీ అంతరాయం ఏర్పడినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక రెండు నౌకలు (గ్రీస్, లైబీరియాలకు చెందినవి) సురక్షితంగా హోర్ముజ్‌ను దాటగలిగాయి. ఆ తరువాత ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో అరోరా అనేక నౌక జర్నీకి బ్రేక్ పడింది. జలసంధిని దాటేందుకు తొలుత ముందుకెళ్లిన నౌక ముసందం తీరం వద్ద వెనక్కు మళ్లినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే చైనాకు చెందిన కొన్ని సరకు రవాణా నౌకలు హోర్ముజ్‌ను దాటేందుకు వేచి చూస్తున్నట్టు కూడా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. చైనా ప్రభుత్వ షిప్పింగ్ సంస్థ కాస్కోతో పాటు మరో సంస్థ హీ రాంగ్ హోయ్‌కు చెందిన నౌకలు హోర్ముజ్ జలసంధికి కొద్ది దూరంలో పర్షియన్ గల్ఫ్ జలాల్లో వేచి చూస్తున్నట్టు సమాచారం. ఇవి జలసంధిని దాటాయా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.



## ప్రమాదం జరిగితే 10 నిమిషాల్లోనే బాధితులను కాపాడుతాం: మంత్రి రాజనర్సింహ

రోడ్డుప్రమాద బాధితులను రక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

2




## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.30 కోట్ల రోలెక్స్ వాచ్‌లు స్వాధీనం..

శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారం, డ్రగ్స్, గంజాయి వంటివి తరచుగా దొరకడం కలకలం సృష్టిస్తోంది. రోజుల వ్యవధిలోనే కోట్ల రూపాయల విలువైన అక్రమ వస్తువులను అధికారులు పట్టుకుంటున్నారు.

2



## కాంగ్రెస్ హయాంలో ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారు: ఎంపీ

2

## పొంగులేటి అవినీతి
# చిట్టా బయట పెట్టింది మేమే..



### హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు.

2



## విద్యార్థులకు గుడ్ న్యూస్.. మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్య ంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

2

## ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి

రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..?

పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలి..

ఆధారాలు చూపిస్తే తప్పకుండా చర్యలు

జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్



మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు.

2

## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు: ట్రంప్

వాషింగ్టన్:

అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఇరాన్ చుట్టూనే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తెలిపారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా బలగాలు ఇరాన్ చుట్టూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా కారణంతో ఒప్పందం అమలు కాకపోతే మళ్లీ యుద్ధం మొదలవుతుందని, ఒప్పందం కుదరకపోతే ఈ సారి మరింత



తీవ్రమైన దాడులు చేస్తామని సూచించారు. ఇరాన్ ఇప్పటికే బలహీనపడిందని..అవసరమైతే పూర్తిగా నాశనం చేస్తామని, గతంలో ఎవరూ చూడని విధంగా ఇరాన్ పై విరుచుకుపడతామని హెచ్చరించారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదని, హర్మూజ్ జలసంధిని తెరవాల్సిందేనని ట్రంప్ స్పష్టం చేశారు.



2

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయం: ఎంపీ అరవింద్

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకోవడం తొందరపాటుతో తీసుకున్న నిర్ణయమని తెలిపారు.

## మీడియాపై దాడులకు పాల్పడటం సరికాదు: వెంకయ్య నాయుడు

పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్ప వరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించా రు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడ టం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు.



2

# పొంగులేటి అవినీతి చిట్టా బయటపెట్టింది మేమే..

## హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

వనపర్తి జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్ధమవుతోందని అన్నారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. ఈరోజు(గురువారం) వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు.

### అవినీతి బాగోతాన్ని బయట పెట్టారు..



మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు.

### నాదర్‌గుల్ భూములను రక్షించాం..

కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణ దారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్.. మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!

ఖమ్మం జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్య ంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయం: ఎంపీ అరవింద్

జగిత్యాల జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ (వీూ ఇష్ట్రుతీఝుజూబతీఅ-చాతీజఉఅఎ) పేర్కొన్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకోవడం తొందరపాటుతో తీసుకున్న నిర్ణయమని తెలిపారు. జీవన్ రెడ్డి అంటే తనకు చాలా గౌరవమని చెప్పుకొచ్చారు. ఈరోజు(గురువారం) జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ బీజేపీలో చేరారు. పార్టీ కండువా కప్పి కమలం పార్టీలోకి ఎంపీ అరవింద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడారు.

### బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుంది..

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి మంట పెడతారని విమర్శించారు. ఓట్ల కోసం ఒక పార్టీ అభివృద్ధి పేరుతో మరో పార్టీ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి సంజయ్ అని ఎద్దేవా చేశారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వచ్చిన ఆశ్చర్యం లేదని విమర్శించారు. సంజయ్ ఫ్రస్టేషన్‌లో పనికిమాలిన స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుందని.. ఆ పార్టీకి విధి విధానాలు కరువయ్యాయని ఎంపీ ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు.

# ప్రమాదం జరిగితే 10 నిమిషాల్లోనే బాధితులను కాపాడుతాం: మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

రోడ్డుప్రమాద బాధితులను రక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందుకు సమగ్ర ట్రామా కేర్ పాలసీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ మేరకు హైదారాబాద్ కొండాపూర్‌లో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి మంత్రి రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ..'రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను తక్షణమే ఆస్పత్రులకు తరలించి ప్రాణాలు కాపాడేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నాం. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి అవసరమైన అన్ని వసతులతో 109 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. రోడ్డు ప్రమాదం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో 10 నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకునేలా ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. అందులో భాగంగా 108 అంబులెన్స్‌ల సంఖ్యా పెంచుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 31 క్రిటికల్ కేర్ బ్లాకులు ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, జగిత్యాల, సంగారెడ్డి, నారాయణపేట్, ఆదిలాబాద్‌లో క్రిటికల్ కేర్ బ్లాకులను ఇప్పటికే ప్రారంభించుకున్నాం.మరో 21 సీసీబీల నిర్మాణం కొనసాగుతోంది. ఈ ఏడాది చివరికల్లా అన్నీ అందుబాటులోకి తీసుకొస్తాం. కొండాపూర్‌లో రూ.41 కోట్లతో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నాం. వీలైనంత వేగంగా నిర్మాణం పూర్తి చేసి అత్యాధునిక వసతులతో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపడతాం. ఇక్కడ నివసించే ప్రజల కోసం ఈ క్రిటికల్ కేర్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయి' అని తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో రూ.30 కోట్ల రోలెక్స్ వాచ్‌లు స్వాధీనం..

హైదరాబాద్:

శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారం, డ్రగ్స్, గంజాయి వంటివి తరచుగా దొరకడం కలకలం సృష్టిస్తోంది. రోజుల వ్యవధిలోనే కోట్ల రూపాయల విలువైన అక్రమ వస్తువులను అధికారులు పట్టుకుంటున్నారు. పటిష్ఠ తనిఖీలు చేస్తున్న ఎయిర్‌పోర్ట్ అధికారులు.. నిందితుల నుంచి వివిధ రకాల వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు.తాజాగా ఇవాళ(గురువారం) అక్రమంగా తరలిస్తున్న రోలెక్స్ వాచ్‌లను సీఐఎస్ఎఫ్ అధికారులు పట్టుకున్నారు. మట్నుత్తం 30 ఖరీదైన రోలెక్స్ వాచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.18 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వీటిని హైదరాబాద్ నుంచి ముంబైకి ఇద్దరు ప్రయాణికులు తరలిస్తున్నట్లు గుర్తించారు. వారిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.మరోవైపు నిన్న(బుధవారం) బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్‌లైన్స్ టీజీ-329 విమానంలో శంషాబాద్‌కు వచ్చిన 14 కిలోల గంజాయిని అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన మోసిన్ బహదూర్ అనే వ్యక్తి బ్యాంకాక్ వెళ్లి తిరుగు ప్రయాణంలో గంజాయి తెచ్చినట్లు గుర్తించారు. దీని విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయిని వివిధ రకాల వస్తువుల్లో రహస్యంగా దాచి తరలించినట్లు అధికారులు చెప్పారు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చి తనిఖీలు చేయగా విషయం బయటపడినట్లు చెప్పారు.అలాగే వారం రోజుల కిందట శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. గత మంగళవారం నాడు బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద 24.45 కిలోల హైడ్రోపోనిక్(గాంజా)ను డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఎయిర్ పోర్టు అధికారులు గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.8.9 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

# కాంగ్రెస్ హయాంలో ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారు: ఎంపి రఘునందన్ రావు

సంగారెడ్డి జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఈరోజు(గురువారం) పటాన్‌చెరు పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. సర్వే నంబర్ 428లో 2 ఎకరాల 18 గుంటల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారుల విస్తరణ ప్రజాసంక్షేమం కోసం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని చెప్పుకొచ్చారు.కబ్జాదారులకు, జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను రాత్రికి రాత్రి కూలగొట్టడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ బయటనే జాతీయ రహదారి విస్తరణ చేయాల్సి ఉండగా .. పాఠశాల తరగతి గదులను కూల్చివేయటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించి పాఠశాల గదులను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల కూల్చివేతలపై అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి

### రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి

### అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..?


### పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలి..

### ఆధారాలు చూపిస్తే తప్పకుండా చర్యలు

### జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. ఈరోజు(గురువారం) గాంధీభవన్‌లో మీడియా తో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..?



అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

### అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలి..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# మీడియాపై దాడులకు పాల్పడటం సరికాదు: వెంకయ్య నాయుడు

చిత్తూరు,

పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్ప వరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించా రు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడ టం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈరోజు(గురువారం) చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు.

### మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లే..

మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. జన్మనిచ్చిన తల్లి ఊరు, దేశాన్ని ఎవరు మరువకూడదని చెప్పుకొచ్చారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఊబిలో పడవద్దని సూచించారు. మనిషి జీవన ప్రమాణం మెరుగుపడాలంటే అందుకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవడం మంచిదని అన్నారు. విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం చదువుతోపాటు ఆటలకు ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన యోగా కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయని.. అమలు చేయడానికి శ్రీకారం చుట్టాయని ప్రస్తావించారు. తాను రాజకీయ వారసత్వానికి వ్యతిరేకినని.. కానీ సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాల వారసత్వాన్ని ప్రోత్సహిస్తానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్.. ఓటేసిన ప్రముఖులు

కేరళ,

అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు క్యూ లైన్లలో ఎదురుచూస్తున్నారు. ఉదయం 9 గంటలకు నమోదైన ఓటింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం



వెల్లడించింది. అస్సాంలో 17.87 శాతం, కేరళలో 16.23 శాతం, పుదుచ్చేరిలో 17.41 శాతం రికార్డయింది. ఇక కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఇతర మంత్రులు, నటులు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి వంటి వారు ఓటు వేశారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# 'పేరు'కుపోయిన వివక్ష

భారతీయ సామాజిక ముఖచిత్రంపై కొన్ని పేర్లు, ఇంటి పేర్లు అక్షరాలా పచ్చబొడిచిన అవమానాలు. ఒక వ్యక్తి పుట్టకతోనే 'దొంగ' అని, 'ముష్టి'వాడని, 'పశువు' అని లేదా 'అంటరానివాడని' ముద్రవేయడం ఆధునిక నాగరికతకే సిగ్గుచేటు. శతాబ్దాల నాటి కుల అహంకారం, వర్ణ వివక్ష పెంచి పోషించిన ఈ 'భాషా హింస'ను ఇంకా మోయడం అంటే మన ప్రజాస్వామ్య వైఫల్యమే. భారతీయ సమాజంలో మనం ఎన్నో సామాజిక సంస్కరణల గురించి మాట్లాడుకుంటున్నాం. కానీ, ఇప్పటికీ కొన్ని వేల కుటుంబాలు తాము ధరిస్తున్న 'ఇంటిపేర్ల' కారణంగా అనుక్షణం మానసిక వేదనను, అవమానాన్ని అనుభవిస్తున్నాయి. కుక్కల, పందుల, లంజపెల్లి, ముష్టి, వెలి వంటి అసభ్యకరమైన, వివక్ష పూరితమైన ఇంటిపేర్లు కేవలం పేర్లు మాత్రమే కాదు.. అవి ఒకనాటి అణచివేతకు మిగిలిన ఆనవాళ్లు. 'పేరు' అనేది కేవలం ఒక సంబోధన కాదు, అది ఒక మనిషి ఆత్మగౌరవ నినాదం. కానీ మన సమాజంలో కొన్ని ఇంటి పేర్లు ఆ వ్యక్తిని నిరంతరం కించపరిచేలా రూపొందించబడ్డాయి. జంతువుల పేర్లతో (కుక్కల, పందుల, గొర్ల, మందుల) మనిషిని పశువుగా చూడాలనే హీనమైన ఆలోచన నుంచి ఇవి పుట్టాయి. వృత్తిపరమైన అవమానం (ముష్టి, చాకలి, మంగలి)తో వృత్తినే కించపరిచేలా ఇంటిపేర్లుగా మార్చడం వెనుక ఉన్న ఉద్దేశం ఆ వ్యక్తిని సమాజంలో నిరంతరం తక్కువ స్థాయిలోనే ఉంచడం.

ఇంటి పేర్లు కొన్ని అసభ్యకరమైన పదజాలం (లంజపెల్లి, గుద్దల, బరిబద్దల)తో వుండి అవమానకరంగా వుంటున్నాయి. ఇవి కేవలం పేర్లు కావు, ఆ కుటుంబాల స్త్రీ పురుషుల గౌరవాన్ని నిలువునా దహించే నిప్పుకణికలు. చారిత్రక కోణంలో చూస్తే, ఈ ఇంటిపేర్లు యాదృచ్ఛికంగా వచ్చినవి కావు. ఒక వర్గాన్ని మానసికంగా దెబ్బతీయడానికి, వారిలో ఆత్మన్యూనతా భావాన్ని నరనరాల్లో నింపడానికి అప్పట్లో పెత్తందారీ శక్తులు చేసిన కుట్ర ఇది.




చదువుకున్న మేధావులు, బుద్ధిజీవులు గుర్తించాల్సింది ఏంటంటే, భాష ద్వారా జరుగుతున్న ఈ హింస, శారీరక హింస కంటే భయంకరమైనది. ఒక విద్యార్థి తరగతి గదిలో తన ఇంటిపేరు చెప్పడానికి తడబడుతున్నాడంటే, అది ఆ పిల్లాడి బలహీనత కాదు, ఈ వ్యవస్థ రుద్దిన వైకల్యం. మన రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికీ 'గౌరవంగా జీవించే హక్కు' ఉంది. కేవలం తాకకపోవడం మాత్రమే అంటరానితనం కాదు, ఒక వ్యక్తిని కులం పేరుతోనో, హీనమైన ఇంటిపేరుతోనో పిలవడం కూడా అంటరానితనమే. అయినప్పటికీ చట్టంగాని, అధికారులు గాని నామమాత్రంగానైనా ఆ వైపుగా ఆలోచన చేయకపోవడం అవమానకరమైన పేర్లను, ఇంటి పేర్లను కొనసాగాలని కోరుకోవడమే కాక మరొకటి కాదు. ప్రభుత్వాలు కేవలం చట్టాలు చేస్తే సరిపోదు, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలి. ఎవరైనా తమ అగౌరవ ఇంటిపేరును మార్చుకోవాలనుకుంటే, ఎలాంటి రుసుము లేకుండా, వారం రోజుల్లోనే సర్టిఫికెట్లు ఇచ్చేలా డిజిటల్ వ్యవస్థను తీసుకురావాలి. కుల చిహ్నాలు లేని, ప్రకృతికి సంబంధించిన లేదా ఆదర్శనీయమైన పదాలను పేర్లుగా, ఇంటిపేర్లుగా ఎంచుకునే హక్కును పౌరులకు కల్పించాలి. ప్రజల్లో సామాజిక చైతన్యం కోసం 'నీ పేరులో గౌరవం ఉండాలి' అనే నినాదంతో పౌరసమాజం పెద్ద ఎత్తున ఉద్యమించాలి. చదువుకున్న సమాజంలో కూడా ఇటువంటి పేర్ల వల్ల విద్యార్థులు, ఉద్యోగులు హేళనకు గురవుతూ తమ ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారు. ఈ సున్నితమైన అంశంపై సామాజిక చైతన్యాన్ని రగిలించే ఉద్దేశంతో, ప్రభుత్వాలు, మేధావులు ఈ సమస్యపై స్పందించి ఒక సమగ్ర కార్యాచరణను రూపొందించి అమలు పరచాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకోవాలి. తక్షణమే 'ఆత్మగౌరవ నామకరణ చట్టాన్ని' తీసుకు రావాలి. అగౌరవకరంగా ఉన్న పేర్లను, ఇంటిపేర్లను మార్చుకోవడం కోసం ప్రత్యేక 'నామకరణ సంస్కరణల బోర్డు' ను ఏర్పాటు చేయాలి. అగౌరవకరమైన, అసభ్యకరమైన, కుల వివక్షతో కూడిన ఇంటిపేర్లు ఉన్నవారికి ఎటువంటి కోర్టు ఫీజులు, గెజిట్ జాప్యం లేకుండా కేవలం ఒక డిక్లరేషన్ ద్వారా తమకు నచ్చిన గౌరవప్రదమైన పేరును ఎంచుకునే హక్కును కల్పించాలి. మరిన్ని కనుగొనండి వీడియో వార్తలు రాష్ట్ర వార్తలు టెక్ ట్రెండ్స్ాశ్రీంశీ =ఘుస – గన్ వదలని గణపతి ఆధార్ నుండి విద్యా ధ్రువపత్రాల వరకు అన్నింటిలోనూ ఉచితంగా మార్పులు చేసే వెసులుబాటు ఉండాలి. ఇంటి పేరు అనేది పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వమే కావచ్చు, కానీ అది అవమాన భారమైతే ఆ వారసత్వాన్ని వదిలేయడమే ధర్మం. గౌరవం లేని చోట సంప్రదాయానికి విలువ లేదు. మన పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి డబ్బో, భూమో కాదు.. సమాజంలో తలెత్తుకుని తిరిగేలా చేసే ఒక 'గౌరవ ప్రదమైన పేరు'. ఈ అక్షర యుద్ధం ఆ ఇంటి పేర్ల వెనుక ఉన్న వివక్ష గోడలు కూలే వరకు సాగాలి. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులారా.. మేల్కొనండి! మన అస్తిత్వం మన చేతుల్లోనే ఉండాలి. అగౌరవ పేర్ల సంకెళ్లను తెంచుకుందాం.. రేపటి తరం తన పేరును గర్వంగా ఉచ్ఛరించేలా నేడే ఈ అక్షర యుద్ధాన్ని ప్రారంభిద్దాం! మనిషిని మనిషిగా గౌరవించే, కుల చిహ్నాలు లేని ఒక నూతన ఆత్మగౌరవ సమాజాన్ని నిర్మించుకుందాం.

# క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి

### మూడు దశల్లో 160 కోట్లతో అభివృద్ధి పనులు

### క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,**

: ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. లోకేశ్ నేతృత్వంలో ఆంధప్రదేశ్ క్రీడాంధ్ర ప్రదేశ్ కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు



మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందన్నారు. యువ కెరటాలైన అధికారులు జిల్లా యంత్రాంగంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ పాత్ర అత్యంత కీలకమని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. దాని అభివృద్ధి కోసం సుమారు 20 సార్లు స్టేడియానికి వెళ్లి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరినట్లుగా స్టేడియంలో ఓ బ్లాక్‌కు మహిళా క్రీడాకారిణి పేరు పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం రూపు రేఖలు మారిపోనున్నాయని చెప్పుకొచ్చారు శాప్ ఛైర్మన్. వచ్చే సంవత్సరం ఓ అంతర్జాతీయ క్రీడాకారుడిని స్టేడియానికి తీసుకువచ్చి కార్యక్రమం చేపడతామని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.

## ఎన్నికల సంఘంతో టిఎంసి సమావేశం

### రసాభాసగా ముసిని భేటీ

**కోల్‌కతా,**

బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం–ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశంలో రసాభాస నెలకొంది. ఏడు నిమిషాల పాటు జరిగిన సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను తాము ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల అధికారులకు భాజపాతో సంబంధాలున్న నిర్దిష్ట ఉదంతాలను ఆయన ముందు లేవనెత్తామన్నారు. దీంతో ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమావేశం నుంచి బయటకు వెళ్లిపొమ్మన్నారని ఆరోపించారు. మరోవైపు టీఎంసీ నేతల సమావేశంలో ఓ ఎంపీ అరుస్తూ గందరగోళం సృష్టించారని ఈసీ ఆరోపించింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో టీఎంసీ ఎంపీ ఇతర ఎన్నికల కమిషనర్లపై కేకలు వేస్తూ.. ఆయనను మాట్లాడకుండా అడ్డుకున్నారని తెలిపింది. బెంగాల్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు, బెదిరింపులు, ప్రలోభాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. టీఎంసీ అధికారిక బృందంతో సమావేశం అనంతరం ఆ పార్టీకి ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించింది. ఓటింగ్ సమయంలో బూత్ క్యాప్చరింగ్, బూత్ జామింగ్ వంటి ఓటర్లకు అంతరాయం కలిగించే చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది.

## రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

### చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం

**అమరావతి,**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.

## యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

### భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ,**

ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

## కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్

### అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు

### ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

## రత్నం ఫౌండేషన్ వారి ఉచిత శిక్షణ



న్యూస్ వార్

ఐఐటి –జె ఈ ఈ/నీట్/ఎంసెట్ పరీక్షల అవగాహన కోసం రత్నం ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత గ్రాండ్ టెస్ట్ కరపత్రాన్ని ఈరోజు చౌటుప్పల్ ఎమ్మార్వో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రత్నం ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ శిభిరాన్ని సద్వినియోగ పరచుకుని విద్యార్థులు ఐఐటి, నీట్ ఎంసెట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా కోచింగ్ కి వచ్చిన విద్యార్థులను కోరారు. రత్నం ఫౌండేషన్ వారు పేద విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న ఈ శిక్షణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యు .మల్లేషం, అధ్యాపకులు , రామయ్య , సనా, యాదాద్రి జిల్లా ఆర్ టి ఐ అధ్యక్షుడు దబాటి శేఖర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ పంపిణి ని సద్వినియోగం చేసుకోండి

### అల్లందేవి గ్రామ ప్రజలకు సర్పంచ్ సౌజన్య రాజుగౌడ్ పిలుపు

న్యూస్ వార్

గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతినెల ఇస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని ఈ నెలలో రాబోయే రెండు నెలల రేషన్ తో కలిపి ఒకేసారి లబ్ధి దారులకు కేంద్ర ప్రభుత్వం పంపిణి చేస్తుందని ఇవ్వనున్నట్లు అల్లందేవిచెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ గ్రామ ప్రజలకు తెలియచేశారు. రోజు రోజుకు పెరుగుతున్న వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలి అనే ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పేదల పెన్నిధి,భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన మూడు నెలల రేషన్ పంపిణి ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## రాజీవ్ ఫౌండేషన్ నుండి ఆర్థిక సహాయం అందజేత



న్యూస్ వార్ :చౌటుప్పల్

రాజీవ్ స్మారక ఫోండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్ట్ నుండి మండలంలోని జైకేసారం చెందిన గంజి జనార్ధన్ కు, లింగారెడ్డిగూడెం కు చెందిన బోధన చిన్న పెంటయ్యకు మరియు హనుమాన్ నగర్ కు చెందిన పొట్టిపల్లి శివకుమార్ కు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎమ్మే ఖయ్యూం నల్ల నరసింహా ఊదరి మాధవ రెడ్డి సురికంటి భగవంత రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

## యాదవ రాజకీయ సదస్సు పోస్టర్ అవిష్కరణ

న్యూస్ వార్ చౌటుప్పల్ : యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ రాజకీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదవ్ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ పోస్టర్ అవిష్కరణ అనంతరం మాట్లాడుతూ . రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా యాదవులు వెనుకబడటానికి ప్రధాన కారణం ఐక్యత లోపమని యాదవులు ఐక్యంగా ఉంటేనే వీటిని సాదించుకోవటం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. అందుకే యాదవులందరు ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యాదవ సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఎర్పాటు చేసి కనీసం 5000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవ యువత విద్యాభివృద్ధి కోసం యాదవ్ హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇది సమాజంలోని పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. జనాభా ప్రాతిపదికన యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదవులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే యాదవ్ రాజకీయ సదస్సును విజయవంతం చేయడానికి ప్రతి యాదవుడు తనవంతు కృషి



చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యాదవ నాయకులు పాల్గొని సమాజ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్ గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్ , రొండే నర్సింహా యాదవ్, పాండు యాదవ్, యముడాల సాయి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్ నుండి రియల్ లైఫ్‌లోకి రండి

## కోమటి రెడ్డికి కూసుకుంట్ల పిలుపు

న్యూస్ వార్ మునుగోడు:



మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈరోజు మునుగోడులో జరిగిన ప్రెస్ మీట్ లో ప్రజా సంక్షేమం మరచిన పాలకపక్షంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రజలకు కనీస అవసరాలు కల్పించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యాడని అన్నారు. ప్రతిపక్షంగా ఉన్న తాము ప్రజల పక్షంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం తమ బాధ్యత అని తెలిపారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో కనీస వసతులు కూడా లేవని ఇద్దరు డాక్టర్లు ఉండాల్సిన ఈ ఆస్పత్రిలో కేవలం ఒకే డాక్టర్ మాత్రమే ఉన్నారని, ఫార్మసిస్ట్ గాని స్టాఫ్ నర్స్ గాని లేరని, కనీసం రోగులకు అవసరమయ్యే మందులు కూడ అందుబాటులో లేవని ఆవేదన వెలిబుచ్చారు. ఎలక్షన్ల సమయంలో ఈ హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రిగా మారుస్తానని హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి తమ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఆ హామీని నేటికి నెరవేర్చలేదని విమర్శించారు. ఇక మునుగోడును మున్సిపాలిటి చేస్తానన్న ముచ్చట జనాలు కూడా మరిచిపోయే స్థితికి వచ్చిందని ఎద్దేవా చేశారు. పులి పల్పుల గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో చెరువు నిర్మాణం కాలువల నిర్మాణం చేపట్టినట్టు ఎమ్మెల్యే వెలిబుచ్చి పాలాభిషేకాలు చేర్పించుకున్నాడని కానీ వాస్తవానికి వచ్చినట్లయితే ఆ గ్రామానికి చెందిన రైతు తన పంట పొలానికి ట్యాంకర్ల ద్వారా పంట చేలుకు నీరందించేందుకై తన భార్య పుస్తెలతాడును అమ్మిన విషయం తన దృష్టికి వచ్చిందని ఇంత చేసిన కూడా ఆ రైతు తన పంటను కాపాడుకోలేకపోయాడని రాజగోపాల్ రెడ్డి మాత్రం పంట పొలాలకు నిరంధించానని పాలాభిషేకాలు మాత్రం చేయించుకున్నాడని విమర్శించాడు. ఈమధ్య చండూరులో జరిగిన మునిసిపల్ ఎలక్షన్లో సమయంలో అక్కడి ఓటర్లను మభ్యపెట్టేందుకై ప్రభుత్వం ద్వారా పింఛన్లు వచ్చేంతవరకు అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు తన సొంత డబ్బులతో పింఛన్ పంపిణీ చేస్తానని చెప్పిన విషయం ఎలక్షన్ల తర్వాత ఎటు పోయిందని ప్రశ్నించారు. ఎప్పుడూ తన చుట్టూ ఉండే భజన బృందంతో చేయని అభివృద్ధిని చేసినట్లు రీల్స్ చేయించి సోషల్ మీడియాలో పెట్టడం తప్ప నియోజకవర్గానికి చేస్తున్న మేలు ఏమీ లేదని అన్నారు. చివరగా వచ్చేది ఉంటే తప్పకుండా వస్తుందని అనుక్షణం రాని దానికోసం ఆరాటపడుతూ నియోజకవర్గ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయవద్దని మంత్రి పదవి రాతలో ఉంటే అది తప్పకుండా వస్తుందని హితవు పలికారు. ఈ ప్రెస్ మీట్ లో మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్, నల్గొండ అంజి బిఆర్ఎస్ సర్పంచులు ఉప సర్పంచ్లు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారుల స్పందన చాలా బాగుంది .. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

భద్రాచలం

వినియోగదారులకు నాణ్యత మరియు మన్నికైన నిత్యవసర సరుకులు అందించడానికి నాలుగు రకాల ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు,సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుతున్న ఎం ఎస్ ఎం ఈ,ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు,జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించడానికి భద్రగిరి మార్ట్ నెలకొల్పడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ నుండి భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచిన నిత్యవసర సరుకుల అమ్మకాలు మరియు కొనుగోలు చేసిన వినియోగదారుల స్పందన గురించి చరవాణి ద్వారా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు మరియు గిరిజన రైతులు అలాగే అటవీ ఉత్పత్తులు మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్ కు అందించే విధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న వినియోగదారుల స్పందన చాలా బాగుందని భద్రగిరి మార్ట్ నెలకొల్పడం వలన డెబ్బై ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు మరియు ఆర్గానిక్ పంటలు పండించే రైతులు,అటవీ ఉత్పత్తులు చాలా వరకు సేల్ అవుతున్నాయని అన్నారు. మేము ఊహించిన దానికంటే ప్రజల నుంచి స్పందన చాలా బాగుందని అన్నారు. కొత్తగా వినియోగదారులు నిత్యవసర సరుకులు కోరితే వారి కోరిక ప్రకారం కూడా భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచుతామని అన్నారు. ప్రస్తుతం భద్రగిరి మార్ట్ కు వచ్చే సరుకులను డిమాండ్ ను బట్టి కల్తీ చేయకుండా అధికారుల చేత గ్రేడింగ్ చేయించడంజరుగుతుందని,ప్రత్యేకంగా ప్యాకింగ్ మరియు డిజైనింగ్ చేయించడం జరిగిందని అన్నారు. భద్రగిరి మార్ట్ నిర్వహణకు ప్రత్యేకంగా సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యవసర సరుకులు కొనాలన్న, అమ్మాలన్న మొత్తం సొసైటీ సభ్యులే బాధ్యత తీసుకుంటారని అన్నారు. భద్రగిరి మార్ట్ లో దొరికే ప్రతి నిత్యవసర సరుకులు తొంభై తొమ్మిది శాతం గిరిజనుల దగ్గర నుండి సేకరించి తీసుకున్న



సరుకులు మాత్రమే అమ్మకాలుచేయడంజరుగుతుందని, త్వరలో సొరకాయ బుర్రలు, మట్టితో తయారుచేసిన వివిధ రకాల వస్తువులతో పాటు ఆకులతో తయారు చేసే ఇస్తరాకులు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఒక నెల తర్వాత భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను హోమ్ డెలివరీ ద్వారా వినియోగదారుల ఇండ్లకు సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అలాగే మూడు నెలల తర్వాత భద్రగిరి మార్ట్ బ్రాంచీలు పాల్వంచ ఖమ్మంలో కూడా ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నామని అన్నారు. అవసరమైతే ఆర్గానిక్ సంబంధించిన నిత్యావసర సరుకులు డిమాండ్ ను బట్టి ఆంధ్ర నుంచి కూడా తెప్పించి అమ్మకాలు జరుపుతామని అన్నారు. భద్రగిరి మార్ట్ మరింత ప్రాచుర్యంలోకి రావడానికి ముఖ్యమైన కూడళ్లలో ముఖ్యంగా దేవస్థానమునకు వచ్చే భక్తులు పర్యాటకులు భద్రగిరి మార్ట్ ను సందర్శించే విధంగా దేవస్థానం ఏరియా తో పాటు ముఖ్యమైన కూడళ్లలో భద్రగిరి మార్ట్ ప్లెక్సీలు త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు.వినియోగదారులకు నిత్యవసర సరుకులు అందించడమే కాక క్రీడాకారులకు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు పొందడానికి భద్రాచలం పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి రెండు కోట్ల యాభైలక్షలరూపాయలునిధులు మంజూరు అయ్యాయని,ఐదు ఎకరాలు స్థలానికి కూడా జీవో రావడం జరిగిందని, మంజూరైన నిధులు స్టేడియం నిర్మాణానికి సరిపోనందున క్రీడల శాఖ మాత్యులకు నివేదించడంజరిగిందని ఒక కోటి యాభై లక్షల రూపాయలు నిధులుమంజూ ుకుఅంగీకరించారని నెల రోజులలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు.తెలంగాణరాష్ట్రమంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) చేత ఆదివాసి కోయ ఇలవేల్పుల చరిత్రకు సంబంధించిన గ్రంథాన్ని ప్రారంభిస్తున్నామని అలాగే ఆదివాసి కోయా కల్చర్ కుసంబంధించినత లపతులుఆదివాసి పెద్దలు అందరూ సంస్కృతి సాంప్రదాయాల గురించి చర్చ గోష్టి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గతసంవత్సరంప్ర ారంభించినగిరిజనమ్యూజియంనకుసందర్శకులతాకిడిరో జురోజుకిపెరుగుతున్నదని,గిరిజనమ్యూజియంలోమరింతహంగ ులతోచూపరులకుప్రతిబింబించేలా రూపొందించడానికి కోటిరూపాయలనిధులువిడుదలయ్యాయని రెండు నెలల్లో మ్యూజియంకు సంబంధించిన డిజైనింగ్ పనులు ప్రారంభిస్తామని ఆయనఅన్నారు.

## కార్మికులసమస్యను పరిష్కరించకతే సమ్మెను ఉధృతం చేస్తాం సిఐటియు,సిపిఎం

భద్రాచలం

గురువారం రోజు న విద్యుత్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా రెండవ రోజు భద్రాచలం డివిజన్ కార్యాలయంముందుజరుగుతున్నటు వంటి దీక్ష శిబిరాన్ని సిఐటియు, సిపిఎంప్రారంభించితమసంఘీభావాన్ని తెలియజేశారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం.స్వామి,సిఐటియు జిల్లా నాయకులు వై వి.రామారావు, మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆర్టిజన్లను అర్హతను బట్టి పోస్టులు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ వలన విద్యుత్ సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఏర్పడిందని అది చాలదన్నట్లు గా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్లకు ఏ పీ ఎస్సీ బీ సర్వీస్ రూల్స్ ను వర్తింపజేయ కుండా కార్మికులనుఇబ్బందులుపెడుతుందని కార్మికులు తమ న్యాయమైన డిమాడ్ల పరిష్కారం కోసం చేసే ఈ సమ్మెను ప్రభుత్వం గుర్తించిచర్చిలకు పిలిసి పరిష్కారం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రెండు వేల ఇరవై రెండు విద్యుత్ సవరణ చట్టం ప్రకారం రానున్న కాలంలో విద్యుత్తు శాఖలోరీఛార్జిమీటర్లుతీసుకొస్తుందని ఈవిషయాలనుప్రజల కుఅర్థమయ్యేలా కార్మిక వర్గం వివరించాలని మన పోరాటాలలోప్రజలనుభాగస్వామ్యం చేయాలని రానున్న కాలంలో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కార్మికుల ఐక్యంగా ఉండకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడు లను తీసుకొచ్చిందని కార్మిక చట్టాల అమలు కోసం దేశవ్యాప్తంగా ఐక్యఉద్యమాలనుపెంపొందించుటకు సిఐటియు సిపిఎం తన శక్త మేరకు ప్రయత్నం చేస్తుందని విద్యుత్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మె పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని వారు అన్నారు



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,